తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
14 నవంబర్ 2025
పేజీలు : 08
Follow :

## ప్రభుత్వాన్ని మోసం చేసి వెనకేసుకున్న

# సొమ్ము కక్కించాలి

### బిల్డర్ రాఘవరావుపై కఠిన చర్యలు తీసుకోవాలి

- వాణిజ్య భవనం అడ్డుపెట్టుకొని అక్రమ ఆదాయం : కసిరెడ్డి
- సంవత్సరానికి కేవలం రూ.1.40 లక్షలు పన్ను మాత్రమే
- జిహెచ్ఎంసి అధికారులకు ముట్టజెప్పి తప్పుడు లెక్కలు
- అధికార పార్టీ ముసుగు.. రాజ్యాంగ వ్యవస్థల అపహాస్యం
- చందానగర్ డెప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు
- భవనంపై దాడి.. నిజాలు బయటపెట్టాలి

**జనం కోసం సంస్థ డిమాండ్**



**శేరిలింగంపల్లి, నవంబర్ 13 (జనంసాక్షి) :**
అధికార పార్టీ ముసుగు కప్పుకొని వాణిజ్య భవనాన్ని అడ్డం పెట్టుకొని లక్షల రూపాయల సంపాదిస్తూ ప్రభుత్వానికి సంవత్సరానికి కేవలం లక్షా 40 వేల రూపాయలు మాత్రమే పండుగ చెల్లిస్తూ అరకోటిక పైగా బొక్కేసిన బిల్డర్ రాఘవరావు, ఆయన సతీమణి సుగుణ పై కఠిన చర్యలు తీసుకోవాలని జనం కోసం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి గురువారం చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాకు ఒక ప్రెస్ నోట్ విడుదల చేస్తూ అధికార పార్టీకి చెందిన మిరియాల రాఘవరావు అనే వ్యక్తి తన భార్యతో కలిసి చందానగర్ సర్కిల్ పరిధి ముంబై జాతీయ రహదారిపై విజయ రాఘవ ఛాంబర్స్ భారీ వాణిజ్య భవనంలో రెండు అంతస్తులకుగాను మొత్తం 16 వేల చదరపు అడుగుల వాణిజ్య స్థలాన్ని భారీ మొత్తానికి అద్దెకు ఇచ్చి ప్రతి నెల లక్షలాది రూపాయలు బాడుగగా తీసుకుంటూ తప్పుడు లెక్కల ప్రకారం సంవత్సరానికి కేవలం లక్షా వేల రూపాయలు మాత్రమే జిహెచ్ఎంసి అధికారులకు పనులు చెల్లిస్తూ భార్య కుంభకోణానికి పాల్పడ్డాడని జనం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆరోపించారు. ముంబై జాతీయ రహదారిపై ఎంత భారీ కమర్షియల్ భవనం పరిధిలో యదేచ్చగా లక్షల రూపాయల అద్దెని వసూలు చేస్తూ కొంతమంది మున్సిపల్ అధికారులకు దొడ్డిదారిన కొంత డబ్బులు ముట్టజెప్పి అతి తక్కువ పన్నును నిర్ధారింపజేసుకుని ఇటు అధికారులను, అటు ప్రభుత్వాన్ని నిట్టనిలువునా ముంచేస్తున్నాడని కసిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ గొడుగు పట్టే మిరియాల రాఘవరావు మొత్తం అక్రమ వ్యవహారాన్ని కొనసాగిస్తూ ప్రజాధనాన్ని లూటీ చేయడంతో పాటు ప్రభుత్వ ఖజానాకు భారీ గండి కొడుతూ రాజ్యాంగ వ్యవస్థలను అపహస్యం చేస్తున్నాడని ఆయన దుయ్యబట్టారు. తాను పూర్తి ఆధారాలతో చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని, తక్షణమే విజయ రాఘవ ఛాంబర్స్ భవనంపై దాడి చేసి నిజాలను నిగ్గు తేలిస్తే తప్పకుండా భారీ కుంభకోణమే బట్టబయలవుతుందని తాను ఉప కమిషనర్ కు వెల్లడించడం జరిగిందని, తప్పకుండా న్యాయం జరుగుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## పొన్నాల్‌లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

- మేడ్చల్ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్ గృహప్రవేశం
- పేదలకు సొంతిల్లు.. రేవంత్ లక్ష్యం
- 5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల పథకం కొనసాగుతోంది
- స్థానికులు పెద్ద ఎత్తున స్పందన



**శామీర్‌పేట్ (జనంసాక్షి):**
మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని పొన్నాల గ్రామంలో మానుక భవాని నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పేద కుటుంబాలకు సొంతిల్లు కల్పించే లక్ష్యంతో 5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల పథకం కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటికే లక్షలాది మంది పేద కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, ➤ మిగతా 3లో..

### జనవరిలో టీడబ్ల్యూజేఎఫ్

# రాష్ట్ర మహాసభలు

### అడహక్ కమిటీ కన్వీనర్‌గా రాంచందర్

అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇండస్థలాలపై సర్కారుకు వినతులు



3

- లావాదేవీల విషయంలో పదేళ్లుగా అనేక అక్రమాలకు పాల్పడ్డాడు
- టీడబ్ల్యూజేఎఫ్ సంఘం నుంచి శాశ్వత బహిష్కరణ
- 15న రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం

## ఫెడరేషన్ ద్రోహి బసవ పున్నయ్య!

3

### ఇంటి స్థలం లేని వారికి

# డబల్ బెడ్‌రూమ్ కేటాయింపు

### ఇంటి నిర్మాణ స్తోమత లేని వారికి స్వయం సహకార సాయం

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



3

## బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

**కేశంపేట, నవంబర్ 13 (జనంసాక్షి)** : మహేశ్వరం డిపో నుండి వయా మండల పరిధిలోని కొత్తపేట , సంగేమ్ గ్రామాల మీదుగా షాద్ నగర్ పట్టణానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్ మహేశ్వరం డిపో మేనేజర్ లక్ష్మీ సుధకు వినతి పత్రాన్ని అందజేశారు. స్పం దించిన మేనేజర్ త్వరలో బస్సు సౌకర్యాన్ని కల్పిస్తానని హామీ ఇచ్చి నట్టు జగదీశ్వర్ తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు శంకర్, కడ్తాల శ్రీధర్ ఉన్నారు.



## సీఎంఆర్ఎఫ్ తో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం

- **మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్**

**కేశంపేట, నవంబర్ 13 (జనంసాక్షి) :** ముఖ్య మంత్రి సహాయ నిధితో నిరుపేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కుంటి వెంకటేష్ కు మంజూరైన 12 వేల 5 వందల రూపాయల, మైసయ్యకు మంజూరైన 60 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడు తూ. .. అనారోగ్యం పాలై ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది వరం లాంటిదని అన్నారు. అనంతరం



లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లప ల్లి శంకర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంజయ్య , నాయకులు రంగు శంకర్, మామిడి అంజయ్యగౌడ్, కుంటి సాయిలు, పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం

**ఎస్ఐ శైలజ**



**కోట్ పల్లి నవంబర్ 13(జనంసాక్షి):** రాజీ మార్గమే రాజ మార్గమని కోట్ పల్లి ఎస్ఐ శైలజ తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసుల సామరస్య పరిష్కారానికి, స త్వర న్యాయం అం దించేందుకు ఈ నెల 15న నేషనల్ లోక్ ఆదాలత్ నిర్వహిం చడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుం టుందన్నారు.

## కాంగ్రెస్ హయాంలో
# పేదల సొంతింటి కల సాకారం

**మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్**



**కేశంపేట, నవంబర్ 13(జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తోనే పేదల సొంతింటి కల సాకారం అవుతుందని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్ అన్నారు. మండల పరిదిలోని కొత్తపేట గ్రామంలో లబ్ధిదారు గుమ్మడి పూజలింగం కు చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులతో కలిసి జగదీశ్వర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడు తూ... ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామంలో అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. లబ్ధిదారులు నిబంధనల మేరకే ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు. అనంతరం లబ్ధిదారు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జగదీశ్వర్ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగు శంకర్, మామిడి అంజయ్య గౌడ్, శ్రీకాంత్, శివ, చింటు, ఆంజనేయులు, జంగయ్య, దాసు, ఎల్లయ్య, యాదయ్య, గణేష్ , కరుణాకర్ పాల్గొన్నారు

# నాణ్యత పరిమాణంతో కూడిన రోడ్డు పనులు చెపాట్టాలి

- **వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.**
- **ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**తాండూరు నవంబర్ 13(జనంసాక్షి):** నాణ్యతతో కూడిన రోడ్డు పనులు చెపాట్టాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు.గురువారం హైదరాబాద్ లోని తన కార్యాలయంలో ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు వికారాబాద్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం గా పూర్తి చేయాలన్నారు.అదేవిధంగా తాండూరు నియోజకవర్గంలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఆర్ అండ్ బీ పనుల గురించి అధికారులతో సమీక్షించారు. నియోజకవర్గంలో జరుగుతున్న రోడ్డు పనులు నాణ్యతతో పాటు, రోడ్డు పనులు జరుగుతున్న సమయంలో వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని నీటిపారుదల ప్రాజెక్టులు, జరుగుతున్న



పనుల గురించి సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ,ఇరిగేషన్ అధికారులు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం

**మర్పల్లి నవంబర్ 13 (జనంసాక్షి):** గురువారం మర్పల్లి మండల పరిధిలోని బూచన్ పల్లి గ్రామానికి చెందిన చాపల లక్ష్మయ్య మరణించాడు. ఇట్టి విషయం భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుని కుటుంబానికి భారత రాష్ట్ర సమితి మర్పల్లి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం పంపాడు. పంపిన నగదును బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షులు మధుకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు



మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందించారు. ర్ రవి, అంజయ్య, శెంక రయ్య, సీనియర్ నాయకులు బక్కన్న, నర్సింలు, మాలేషం, పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం




**కుత్బుల్లాపూర్ నవంబర్ 13 (జనంసాక్షి):** జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలోని మొదటి అంతస్తులో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కార్యాలయంలో ఉన్న ఫైళ్ళకు నిప్పు అంటుకోవడంతో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రాణభ యంతో బయటికి పరుగులు తీశారు. ప్రమాదం సంభవించడానికి గల కారణాలు తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ వల్లనే ప్రమాదం సంభవించవచ్చు అని ఊహాగానాలు వెలువడుతున్నాయి. సంఘటన స్థలాన్ని చేరుకున్న ఫైర్ ఇంజన్‌లు సిబ్బంది సమాచారంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్లు మంటలు ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు.

## ప్రభుత్వ ఆధికారులు ..
# నిర్లక్ష్య ధోరణిని వీడాలి

- **బీజేపి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి**

**కేశంపేట, నవంబర్ 13 (జనంసాక్షి):** మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది తమ నిర్లక్ష్య ధోరణి వీడాలని బీజేపీ జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజలకు సేవలను అందించాల్సిన అధికారులు కార్యాలయాలకు సమయానికి రాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల వ్యవహార శైలితో మారుమూల గ్రామాల నుండి పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే ప్రజలు కార్యాలయాల ఎదుట పడిగాపులు కాయాల్సి వస్తుందని ఆరోపించారు. మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు



పంట నష్ట పోయిన బాదిత రైతుల వివరాలను తెలుసు కునేందుకు వ్యవసాయ శాఖ కార్యాలయానికి 11 గం టల సమయంలో వెళితే కార్యాలయానికి తాళం వేసి ఉందన్నారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారినికి ఫోన్ చేయగా ఆమె నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ ధోరణిని మా ర్చుకొని ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని నరే ందర్ రెడ్డి హితవు పలికారు.

## ఎమ్మెల్యే శంకరయ్య చేతుల మీదుగా చెక్కుల పంపిణీ

**హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు**



**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి):** జిల్లేడు చౌదరిగూడెం మండలానికి చెందిన 2లక్షల 86 వేల 500 విలువ గల సిఎం ఆర్ ఎఫ్ చెక్కు లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలివెంద్రపల్లి రాజు చేతుల మిదిగా లబ్ధిదారులు అందుకున్నారు. అనారోగ్య కారణాలవల్ల ఇబ్బంది ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వం అని నాయకులు పేర్కొన్నారు.ఈ ప్రభుత్వం పై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా బీసీ సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ అశోక్,ఎంపీపీ తనయులు ఆంజనేయులు , మండల యూత్ అధ్యక్షులు కుమార్, సత్యంరెడ్డి, శివమౌళి, నర్సింహులు, నవీన్ గౌడ్, వెంకటేష్, రామచంద్రయ్య, భాస్కర్ గౌడ్, మోహన్, పద్మారం వెంకటేష్ యాదవ్, బొమ్మగాళ్ళ వెంకటేష్ ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫెడరేషన్ ద్రోహి బసవపున్నయ్య!

**హైదరాబాద్, నవంబర్ 13 (జనంసాక్షి)**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్‌లో అనేక అక్రమాలకు అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్న ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య సంఘ ద్రోహి అని, అతనిని ఫెడరేషన్ యూనియన్ నుంచి శాశ్వతంగా బహిష్కరిస్తున్నట్లు పలువురు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, వ్యవస్థాపక సభ్యులు ప్రకటించారు. గురువారం హైదరాబాద్ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశంలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయకుమార్, వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు,కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడి బాపురావు,సీనియర్ జర్నలిస్టులు, వ్యవస్థాపక సభ్యులు ఎం.యాదగిరి, కే. సారంగపాణి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అశోక్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడినైన మామిడి సోమయ్యతో పాటు మరో నలుగురు సీనియర్ నాయకులు, వ్యవస్థాపక సభ్యులను సంఘం నుంచి బహిష్కరించినట్లు బసవపున్నయ్య ప్రకటించడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. రాష్ట్ర కార్యవర్గం జరగకుండానే జరిగినట్లు అబద్ధపు వార్తలు సృష్టించి ప్రకటన చేయటం హాస్యాస్పదమని, బైలా ప్రకారం సంఘం అధ్యక్షుడిని, ఇతర ఆఫీస్ బేరర్లను బహిష్కరించేందుకు కార్యవర్గానికి గానీ, సంఘ ప్రధాన కార్యదర్శికి గానీ ఎటువంటి హక్కు లేదని సమావేశంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ కాలపరిమితి ముగిసిందని, కొత్త కమిటీని ఎన్నుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయకుండా, విస్తృత సమావేశం ఏర్పాటు చేయాలన్న అధ్యక్షుడి విజ్ఞప్తిని పట్టించుకోకుండా తన పదవిని కాపాడుకునేందుకు బసవ పున్నయ్య అడ్డదారులు తొక్కుతున్నారని ధ్వజమెత్తారు. దీనిపై ఇప్పటికే ఆయనకు లీగల్ నోటీస్ కూడా జారీ చేయటంతో పాటు లీగల్



నోటీసు సంబంధించి పబ్లిక్ నోటీస్ కూడా వార్తాపత్రికల్లో ప్రచురించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో బెంబేలెత్తి పోయిన బసపున్నయ్య హడావిడిగా ఈ ప్రకటన జారీ చేశారని అన్నారు. ఇది చెల్లదని, ఒకవేళ సంఘంలో జరుగుతున్న పరిణామాలకు ఆయన సమాధానం చెప్పదలుచుకుంటే లీగల్ నోటీస్ కు సమాధానమిచ్చి లేబర్ కమిషనర్ కు తెలియజేసి, తన వాదనను వినిపించాలని అన్నారు. సంఘం ఆర్థిక లావాదేవీల విషయంలో పదేళ్లుగా బసవపున్నయ్య అనేక అక్రమాలకు పాల్పడి సభ్యులకు లెక్కలు చెప్పకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడిందే కాకుండా ప్రత్యారోపణలు చేస్తూ మొండిగా, మూరంగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. 18 ఏళ్ళు సభ్యులను మోసం చేశాడని, సంఘంలో ఏ ఒక్క జర్నలిస్టుకు న్యాయం చేయలేదని అన్నారు. ఈ గందరగోళ పరిస్థితుల పట్ల సంఘం సభ్యులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, దీనిపై ఇప్పటికే చర్చించేందుకు విస్తృతస్థాయి సమావేశం ఈనెల 15వ తేదీన హైదరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అన్ని విషయాలపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సంఘాన్ని విచ్ఛినం చేస్తూ, తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర వ్యవస్థాపక సభ్యులు యాదగిరి, సీనియర్ జర్నలిస్టు సారంగపాణి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నాల్‌లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్, శామీర్‌పేట్ మాజీ మండల అధ్యక్షులు వైస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జనవరిలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర మహాసభలు

**హైదరాబాద్, నవంబర్ 13 (జనంసాక్షి) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర మహాసభలను వచ్చే సంవత్సరం జనవరి చివరి వారంలో నిర్వహించాలని సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం(సర్వసభ్య సమావేశం) తీర్మానం చేసింది. మహాసభల నిర్వహణ కోసం సీనియర్ జర్నలిస్ట్స్ సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు పి.రాంచందర్ కన్వీనర్ గా నియమించింది. మరో 23 మందితో అడహక్ కమిటీని ఏర్పాటు చేసింది. గురువారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీనియర్ జర్నలిస్ట్ పిల్లి రాంచందర్ అధ్యక్షతన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమావేశం జరిగింది. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ, ఉపాధ్యక్షులు జి. మాణిక్ ప్రభు, తాటికొండ కృష్ణ, గుడిగ రఘు, బి. రాజశేఖర్, కార్యదర్శులు ఎస్కె సలీమ, ఈ చంద్రశేఖర్, బి. జగదీష్, కొప్పు నిరంజన్, బి. దయాసాగర్, రాష్ట్ర కార్యదర్శి నవీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మణిమాల, విజయ, బీవీఎన్ పద్మరాజు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ఫెడరేషన్ రాష్ట్ర ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులు, 33 జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు, స్టేట్ కౌన్సిల్, నేషనల్ కౌన్సిల్, అక్రిడిటేషన్ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టులకు సంబంధించి అక్రిడిటేషన్లు, ఇండ్లస్థలాలు, హెల్త్‌కార్డుల విషయంలో త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించింది. మామిడి సోమయ్య, బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితూడి బాపూరావు ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేయడంతోపాటు సంఘం నుంచి శాశ్వతంగా బహిష్కరిస్తూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం చేసిన తీర్మానాన్ని విస్తృతస్థాయి సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. బహిష్కరణకు గురైన వారికి ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు, కార్యకలాపాలు నిర్వహించరాదని సమావేశం తీర్మానించింది. ఈ విషయాన్ని జర్నలిస్టులు, ఫెడరేషన్ శ్రేయోభిలాషులు గ్రహించాలని విజ్ఞప్తి చేసింది. ఏకపక్షంగా సోమయ్య వేసిన జిల్లా కమిటీలను రద్దు చేస్తున్నట్టు విస్తృత కార్యవర్గం ప్రకటించింది.

## ఇంటి స్థలం లేని వారికి డబల్ బెడ్ రూమ్ కేటాయింపు

### ఇంటి నిర్మాణ స్తోమత లేని వారికి స్వయం సహకార సాయం

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 13 (జనం సాక్షి):** స్వంత స్థలాలు లేని అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేందు చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం తెలిపారు.గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు తదితర అంశాలపై ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఇంజనీయర్లు, విద్యుత్తు శాఖ అధికారులతో గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతి ఒక్కరికి ఇళ్లు కలిగి ఉండడం ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమన్నారు. జిల్లాలో 12 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినప్పటికీ, లబ్ధిదారుల్లో గృహ నిర్మాణానికి ఖర్చు ఎక్కువ అవుతుందనే భయంతో పనులు మొదలు పెట్టడం లేదని తెలుపుతూ తక్కువ ఖర్చులో ఇంటి నిర్మాణం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యి ఇల్లు నిర్మాణానికి స్తోమతలేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని ఇళ్లు నిర్మించుకునేలా అధికారులు చొరవ చూపాలని ఆయన తెలిపారు.జిల్లాలో ఇప్పటికీ పూర్తయిన, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను పూర్తిగా స్వంత స్థలం లేని అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ కాని వాటికి పనులు మొదలయ్యేలా అదిరే అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మంజూరు అయిన ఇండ్లు నిర్మించుకోనట్లయితే ఇండ్లు రద్దు అవుతాయని ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు ఖర్చు తగ్గే విధంగా ఇటుకలు తయారు చేసే యాజమాన్యాలకు లాభార్జితంతో కాకుండా తక్కువ ధరకు లబ్ధిదారుని అందించాలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డీఆర్డిఓ శ్రీనివాస్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పావని జన్మదిన వేడుకలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** సికింద్రాబాద్ పరిధిలో రాణిగంజ్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రోజున చిన్నారుల మధ్యలో స్కై ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కుమారి ఓ. పావని జన్మదిన వేడుకలను జరిపారు. చిన్నారులకు ఇష్టమైన వివిధ రకాల తినుబండారాలను, ఆటవస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమములో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సరిత, ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి ఆర్థికంగా పేదలకు గొప్పవరం

### కొలన్ హన్మంత్ రెడ్డి

**నిజాంపేట్ నవంబర్ 13(జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీనివాస నగర్ కాలనీ వాసి పవన్ కుమార్ అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్సకు ఆర్థిక స్థోమత లేక స్థానిక ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా, వెంటనే స్పందించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా రూ.2.50 లక్షల సీఎం సహాయనిధి ఎల్వోసీ మంజూరు చేయించారు. గురువారం బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో హన్మంత్ రెడ్డి ఈ మంజూరు పత్రాలు అందజేశారు.

అదే కార్యక్రమంలో అనారోగ్యంతో బాధపడుతున్న మరో 7 మంది పేదలకు మంత్రి శ్రీధర్ బాబు ద్వారా సీఎం సహాయనిధి మంజూరు చేయించి చెక్కులు అందజేశారు. ప్రగతి నగర్ వాసి తొండిపు సతీష్ శ్రవణ్‌కు రూ.60,000, దేవేందర్ నగర్ వాసి కూతురు నిర్మలకు రూ.60,000, 131 డివిజన్ చింతల్ వాసి కే శేషగిరిరావుకు రూ.50,000, వల్లభాయ్ నగర్ వాసి కుమ్మురత్నంకు రూ.60,000, 129 డివిజన్ సూరారం శివాలయం నగర్ వాసి నక్క సుశీలకు రూ.32,500, 125 డివిజన్ చంద్రగిరి నగర్ వాసి మహమ్మద్ హమీద్‌కు రూ.53,500, దూలపల్లి వాసి సురకంటి ప్రభాకర్‌కు రూ.60,000 మంజూరయ్యాయి.

హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్వోసీ చెక్కుల ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందని, అనారోగ్య బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు.కార్యక్రమంలో ఎన్ఎంసి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, బహదుర్‌పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పద్మ రావు (గోపాల్), సీనియర్ నేత సిద్దనోల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గణేష్, పెరిక శివ, ఎండి జాకీర్, సంతోష్ ముదిరాజ్, రాజి రెడ్డి, ప్రవీణ్ (లడ్డు), భాస్కర్ రెడ్డి, గురువ రెడ్డి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్

### సరైన పత్రాలు లేని 44 మోటార్ సైకిల్స్, 2 ఆటోలు, ఒక కారు స్వాధీనం

### పట్టణ సిఐ జీ.సంతోష్ కుమార్.

తాండూరు నవంబర్ 13(జనంసాక్షి)పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకే ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించామని ప్రజలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని పట్టణ సిఐ జి.సంతోష్ కుమార్ తెలిపారు.గురువారం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అదేశానుసారం డిఎస్పీ బాల కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని మాణిక్ నగర్ లో కార్డెన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ మరియు రూరల్ సిఐ నగేష్ ఎస్ ఐ లు డివిజన్ చెందిన సుమారు 40 మంది పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సరైన పత్రాలు లేని 44 మోటార్ సైకిల్స్, 2 ఆటోలు, ఒక కారు స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ సిఐ జీ.సంతోష్ కుమార్ మాట్లాడుతూ అక్రమ వాహనాలు, నేర చట్టాలు గుర్తించి నివారించడం, శాంతి భద్రతల పరిరక్షణకు అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించడం, డ్రగ్స్, మత్తు పదార్థాల సరఫరా వంటి నేరాలపై కట్టుదిట్టమైన నిఘా ఉంచడం, ప్రజల్లో పోలీస్ పై విశ్వాసం పెంపొందించి, భద్రతా వాతావరణం నెలకొల్పడం కార్డెన్ సెర్చ్ ప్రధాన ఉద్దేశం అని అన్నారు.ప్రజల భద్రత మా మొదటి కర్తవ్యం అన్నారు. కార్డన్ సెర్చ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను గుర్తించి నేరాలను



అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. సరైన పత్రాలు లేని వాహనాలను నడపరాదన్నారు. కొత్త అద్దెదారుల వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే 100 నంబర్‌కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రతకు కట్టుబడి శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి తనిఖీలు తరచుగా కొనసాగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రేపు జాతీయలోక్ అదాలత్ రాజీతో స్నేహబంధం

## మేడ్చల్ మల్కాజ్ గిరి కలెక్టర్ నీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్ నవంబర్ 13 (జనంసాక్షి):** మల్లాపూర్ సర్వే నెం 110 లోని 300 గజాల ప్రభుత్వ స్థలం, 1996 లో అప్పటి ప్రభుత్వం ఆదేశాల మేరకు, అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నవోదయ మహిళ మండలికి కేటాయించిన స్థలంలో అప్పటి కాప్రా మున్సిపాలిటీ వారు శాశ్వత భవనం నిర్మించడం జరిగింది. అని సదారు స్థలంలో భవన నిర్మాణం చేసిన తరువాత మిగిలిన ఖాళీ స్థలానికి ప్రహరీ గోడ శంకుస్థాపన చేశారు. కాని ఇట్టి స్థలాన్ని కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జాకు ప్రయత్ని స్తున్న నేపథ్యంలో అట్టి స్థలాన్ని కబ్జాలను నుండి కాపాడి. ప్రజలకు ఉపయోగ పడే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఉప్పల్ శాసన సభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ శ్రీ మను చౌదరి కి వివరించి వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి , పి జి సుదర్శన్, రాజేష్, గున్న, పాల్గొన్నారు.

## మచ్చబొల్లారంలో అభివృద్ధి వేగం
## రెండు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్



**అల్వాల్, నవంబర్ 13 (జనంసాక్షి):** మచ్చబొల్లారం డివిజన్‌లో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. హరిజనబస్తీ –కుమ్మరి బస్తీ లింక్ రోడ్డులో సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ గురువారం శంకుస్థాపన చేశారు. ?26 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ రోడ్డుతో పాటు ఇటీవలే పూర్తయిన డ్రైనేజీ సౌకర్యం తోడవడం స్థానికులకు పెద్ద సౌలభ్యం కలిగించనుంది. ఈ రోడ్డుతో ముఖ్యంగా కూలీ వర్గ ప్రజలకు రాకపోకలు సులభమవుతాయని కార్పొరేటర్ తెలిపారు. తరువాత గంగాపుత్ర సంగం సమీపంలో వెంకటేశ్వర కాలనీ- కృష్ణనగర్‌లను కలిపే సీసీ రోడ్డుపనులను ఆయన ప్రారంభించారు. ఈ పనులు ?9 లక్షల వ్యయంతో చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు జి. వెంకటేష్, రాజయ్య, నరసింహులు, యాదగిరి, అనురాధ, వనజ, భారతి, బేగం, ఖాజా, కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, సర్వేశ్ యాదవ్, వెంకటేశ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, లడ్డూ రెడ్డి, దేవా, సంపత్ యాదవ్, విష్ణు, స్వామి, ఆనంద్, రమేశ్, భగీరథ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో తెలంగాణ ఫస్ట్ హోమ్ గార్డ్స్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఆవిర్భావం

**శేరిలింగంపల్లి, నవంబర్ 13 (జనంసాక్షి) :** సైబరాబాద్ కమిషనర్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర తొట్ట తొలి తెలంగాణ ఫస్ట్ హోమ్ గార్డ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఆవిర్భావం జరిగింది. ఈ సందర్భంగా గురువారం సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి కమిషనరేట్ ప్రధాన కార్యాలయం ఆవరణలో నూతన కార్యవర్గాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ హోంగార్డుల సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, హోంగార్డుల సోషియో ఎకనామిక్ పురోవృద్ధి కి కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం ఎలక్షన్ అధికారి మరియు అసిస్టెంట్ రిజిస్ట్రార్ కే ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ ఫస్ట్ హోంగార్డ్స్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ సంస్థకు పారదర్శకమైన పద్ధతిలో ఎన్నికలను నిర్వహించి సొసైటీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ నూతన ప్రతినిధులుగా బి.గోపాల్, ఎం.అశోక్ కుమార్, ఇ.బుచ్చయ్య, పి.నరేందర్ రెడ్డి, టి. మన్మధ రావు, జి.చిన్నమ్మ, జయలక్ష్మి తదితరులు నియమితులయ్యారు. సొసైటీ ఎక్స్ అఫీషియో ప్రతినిధుల అధ్యక్షులుగా జాయింట్ కమిషనర్ డాక్టర్ గజరావు భూపాల్, ఉపాధ్యక్షులుగా కార్ ఎడిసిపి జె.కె శామీర్, కోశాధికారిగా హోంగార్డ్స్ విభాగం ఆర్.ఐ ఎం. విజయ్ ఆనంద్ ఎంపికయ్యారు.



### వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి



**వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 13 (జనంసాక్షి):** ఈ నెల 15 వరకు జరుగనున్న జాతీయ లోక్-అదాలత్ ను సద్వినియోగం చేసు కోవాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. రాజీ మార్గమే.. రాజ మార్గం! రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడవచ్చు.జిల్లా ఎస్పీ తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ కుదుర్చు కోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీపడేలా లోక్ అదాలత్ దోహదపడుతుందని, ఈ నెల 15 వ తేది వరకు జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు సూచించడం జరిగింది. రాజీ పడదగిన కేసులు, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాల సమ్మతితో రాజీకి కుదుర్చుకోవడానికి అవకాశం ఉంటుంది అన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి, బాధితులు కోల్పోయిన డబ్బులు త్వరగా బాధితులకు అందే విధంగా చూడాలని, 25 వేల రూపాయల కంటే తక్కువ డబ్బు కోల్పోయిన కేసులలో లోక్-అదాలత్ ద్వారా ఫిర్యాదు చేసుకొని, ఎఫ్ఐఆర్ లేకుండానే రీఫండ్ ప్రక్రియా చేసుకో వచ్చని అన్నారు.

జాతీయలోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా అధికారుల నుండి కాని స్టేబుల్ వరకు ప్రతి ఒక్కరు భాధ్యత యుతంగా వ్యవహరించి, రాజీ పడదగిన అన్ని కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీపడేలా చూడాలన్నారు. జాతీయ లోక్-అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని సూచించడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి
### రాష్ట్ర హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ ఐఏఎస్



**బొంరాస్ పేట,నవంబర్ 13 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్ ఐఏఎస్ సూచించారు.గురువారం మండల పరిధిలోని మెట్లకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అడిషనల్ కలెక్టర్ సుధీర్,అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా గౌతమ్ ఐఏఎస్ మాట్లాడుతూ ఇల్లు మంజూర అయి ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేక నిర్మించు కోలేని వారి కోసం ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా వరుణం ఇప్పించేదుకు అవకాశం కల్పించిందన్నారు అందుకు అనుగుణంగా లబ్దిదారులకు అధికారులు రుణం మంజూరయ్యేలా చూడాలని ఆదేశించారు.ప్రతి ఒక్క లబ్దిదారు ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని, ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ చందర్, ఎంపీడీఓ వెంకన్ గౌడ్,మండల హౌసింగ్ ఏఈ వరుణ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,రాంరెడ్డి,నరసింహ నాయుడు,ప్రవీణ్,పంచాయతీ కార్యదర్శి సిద్దు,ఈసీ ఇలియాస్,తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆంటోనోవ్ ఎఎన్-124 ల్యాండింగ్

**రాజేంద్రనగర్, నవంబర్13(జనంసాక్షి):** ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన కార్గో విమానాల్లో ఒకటైన ఆంటోనోవ్ ఎఎన్-124 రుస్లాన్ మళ్లీ హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. ఈ భారీ విమానం రాకతో విమానాశ్రయం పరిసరాల్లో ఉత్సాహం నెలకొంది. 150 టన్నుల వరకు బరువైన ప్రత్యేక ఆకృతిలోని కార్గోను రవాణా చేయగల ఈ విమానం ల్యాండింగ్, ఆర్జిఐఏ అంతర్జాతీయ ప్రమాణాల సదుపాయాలు, ఆధునిక కార్గో హ్యాండ్లింగ్ వ్యవస్థలు భారీ రవాణా సామర్థ్యాన్ని మరోసారి నిరూపించిందని అధికారులు తెలిపారు. ప్రతి సారి ఆంటోనోవ్ విమానం రావడం ఆర్జిఐఎల్ ప్రత్యేక ఉత్సాహాన్ని కలిగిస్తుందని, గ్లోబల్ ఆపరేషన్లకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని వారు పేర్కొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తూంకుంట మున్సిపల్ పరిధిలోని శామీర్ పేట్, అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని అలియా బాద్, మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని జగన్‌గూడ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను శామీర్ పేట్ సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి ,వైస్ చైర్మన్ మేకల ఐలయ్య యాదవ్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి భిక్షపతి ,సొసైటీ డైరెక్టర్లు తదితరులు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, రైతులు తమ ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ కేంద్రాల ద్వారా విక్రయించవచ్చని తెలిపారు.రైతు లకు తగిన కనీస మద్దతు ధర అందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జిడిపల్లి వేణుగోపాల్ రెడ్డి ,మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ,అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్ , ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు,బి ఆర్ ఎస్ నాయకులు మోహన్ రెడ్డి, మల్లేష్ గౌడ్, అనిత, శ్రీకాంత్ రెడ్డి, బి ఎన్ ఆర్, వెంకట్ రెడ్డి,అనుబంధ సంఘాల అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు,అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులకు దుమ్ము,దూళితో తప్పని తిప్పలు
### అసంపూర్తి రోడ్డు వేసి సమస్య పరిష్కరించాలని ప్రజల వేడుకలు



**బొంరాస్ పేట,నవంబర్ 13 (జనంసాక్షి):** మండల పరిధిలోని తుంకి మెట్ల నుండి నాందార్ పూర్ దారిపై వెళ్లే వాహనదారులు దుమ్ము,దూళి రోజురోజుకు పెరుగుతుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత రెండు నెలల క్రితం తుంకిమెట్ల గ్రామంలో రోడ్డు తవ్వి సిసి రోడ్డు వేయా ల్సిన అధికారులు ఇప్పటివరకు వేయకపోవడం,పనులు నత్తడకన సాగడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు.దుమ్ము ద్విచక్ర వాహనాలపై వెళ్ళే వారిపై పడి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న రోడ్డును బాగు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.